
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | శనివారం 5 ఏప్రిల్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# విస్తరణ... ఇంకా ఉంది



## తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మళ్లీ వాయిదా

## డైలీ సిరియల్ లా మంత్రివర్గ విస్తరణ

## కొత్త మంత్రుల ఎంపిక విషయంలో అనూహ్య పరిణామాలు

## ఈ నెల 3న విస్తరణ జరుగుతుందని అందరూ ఊహించినప్పటికీ, చివరి నిమిషంలో తెరపైకి ఢిల్లీ నుంచి కొత్త ట్విస్ట్‌లు

## మంత్రుల జాబితా ఖరారైనట్లు పార్టీ ముఖ్య నేతలు భావించినా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కొన్ని పేర్లపై అభ్యంతరం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

ఈసారి కచ్చితంగా జరుగుతుంది అనుకున్న తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మళ్లీ వాయిదా పడిపోయింది.. డైలీ సిరియల్ లా వ్యవహారంనడుస్తోంది. కొత్త మంత్రుల ఎంపిక విషయంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నెల 3న విస్తరణ జరుగుతుందని అందరూ ఊహించినప్పటికీ, చివరి నిమిషంలో ఢిల్లీ నుంచి కొత్త ట్విస్ట్‌లు తెరపైకి వచ్చాయి. మంత్రుల జాబితా ఖరారైనట్లు పార్టీ ముఖ్య నేతలు భావించినా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కొన్ని పేర్లపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో పరిస్థితి మారింది. దీంతో, కొత్త జాబితా కోసం పార్టీ నేతలు మళ్లీ కసరత్తు ప్రారంభించారు, మరో ఇద్దరి పేర్లు చర్చలోకి వచ్చాయి.రాష్ట్ర కేబినెట్‌లో ఆరు స్థానాలు ఖాళీగా ఉండగా, సామాజిక, ప్రాంతీయ సమీకరణల ఆధారంగా నలుగురిని ఎంపిక చేసేందుకు గత నెలలో ఢిల్లీ(లో నిర్ణయం జరిగింది. ఉగాది సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌తో సమావేశంలో కూడా విస్తరణ గురించి సూచనలు ఇచ్చారు. కానీ, రాహుల్ గాంధీ కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ఇప్పటికే కొమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉండగా, ఆయన సోదరుడికి మరోసారి అవకాశం ఇవ్వడం ఎందుకని రాహుల్ ఆరా తీశారు. అయితే, రాజగోపాల్‌కు పార్టీలో చేరినప్పుడే మంత్రి పదవి హామీ ఇచ్చామని నేతలు వివరించినప్పటికీ, తుది నిర్ణయం కోసం వేచి చూడాలని రాహుల్ సూచించినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. సీనియర్ నేత జానారెడ్డి హైకమాండ్‌కు రాసిన లేఖ సంచలనంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదని, - మిగతా3లో




## 80 వేల సంఘాలకు రూ.8 వేల ఋణాలు

### కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా లక్ష మందికి లబ్ది

### లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన పురపాలక శాఖ మంత్రి నారాయణ

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

మహిళా వ్యాపారాభివృద్ధిలో భాగంగా పలువురి లబ్ధిదారులకు బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన రూ. 143.55 కోట్లు, పీఎం స్వానిధి ద్వారా రూ. 2.21 కోట్లు రుణాలకు సంబంధించిన చెక్కును పురపాలక శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా శనివారం లబ్ధిదారులకు అందజేశారు. అంతేకాకుండా అత్యుత్తమ ప్రతిభ కలిగిన ఇ%-% ఎంటర్‌ప్రెన్యూర్లకు (ప్రతి జిల్లా నుండి ఒక్కరికి) ప్రశంస, ఎక్సలెన్స్ సర్టిఫికెట్లు అందజేశారు. స్వయం సహాయక సంఘ మహిళల కొరకు అధికారిక వెబ్‌సైట్, మహిళాకాశం యాప్, పట్టణ నిరాశ్రయుల వసతి గృహం కొరకు - మిగతా3లో

# ప్రసాద్ సీడ్స్.. లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి సహాయం

### రూ. 10 కోట్లు ఇవ్వనున్నట్లు ప్రసాద్ సీడ్స్ చైర్మన్ ప్రసాద్

### అభినందించిన సీఎం చంద్రబాబు

### సీఎం పిలుపుతో పీ4కి అనూహ్య స్పందన



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

అట్టడుగున ఉన్న పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన పీ4 కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోంది. ముఖ్యమంత్రి పిలుపు మేరకు... పేదలకు చేయూతను అందించేలా పీ4 కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు సంపన్నవర్గాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు మార్గదర్శకులుగా ఉండి...బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో ఏకంగా సొంత నిధులతో ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మించి ఇవ్వడానికి గుంటూరు జిల్లాలో ఒక పారిశ్రామిక వేత్త ముందుకు వచ్చారు. గుంటూరు జిల్లా కాకమాను మండలంలో రైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమ్మమూరు కెనాల్ ద్వారా నీటి సౌకర్యం ఉన్నా... చివరి భూములకు నీరు అందడం లేదు. ఇక్కడ లిఫ్ట్ నిర్మిస్తే ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరతాయి. దీంతో ఈ సమస్యను పరిష్కరించడానికి పి4పై సిఎం ఇచ్చిన పిలుపును అందుకుని ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ ముందుకు వచ్చారు. తమ సొంతూరులో - మిగతా3లో

# ఆస్తులపై అందుకే షర్మిల దుష్ప్రచారం'




### డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే చంద్రబాబు ఆమెను తెరపైకి తీసుకొచ్చారని

### 'షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల నియంత్రణ లో ఉన్నాయి

### ఆ ఆస్తులు ఇవ్వలేదంటూ వైఎస్ షర్మిల దుష్ప్రచారం చేస్తున్నారు

### జగన్ - షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్‌గా ఉంది

**అనంతపురం**

ఆస్తుల పంపకాల విషయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై షర్మిల చేస్తున్న ఆరోపణలను మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్ రెడ్డి ఖండించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే చంద్రబాబు ఆమెను తెరపైకి తీసుకొచ్చారని అన్నారాయన. హత్యకు గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని ఈ నెల 8వ తేదీన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించనున్నారు. ఈ నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు వైఎస్సార్‌సీపీ నేతలు శనివారం భేటీ నిర్వహించారు. అనంతరం సతీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'షర్మిల చెబుతున్న - మిగతా3లో

# తాను దంతేశ్వరి మాత ఆశీస్సులు పొందా

- మావోయిస్టులకు అమిత్ షా సవాల్
- వచ్చే నవరాత్రి నాటికి ఎర్ర బీభత్సం అంతం కావాలన్నారు.
- ప్రపంచానికి చాటి చెప్పే పాండుం ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది
- మోదీ నుంచి తానొక సందేశం తెచ్చా.. వచ్చే ఏడాది దేశంలోని ప్రతీ గిరిజన జిల్లా నుంచి కళాకారులను ఒకే పేరుతో బస్తర్ పాండుం ఉత్సవాలకు తీసుకొస్తాం"



# 80 వేల సంఘాలకు రూ.8 వేల ఋణాలు

-మొదటిపేజీ తరువాయి

"నివాసం యాప్", సంఘాలలోని లోను సాధుపాయం కొరకు లోన్ ఛార్జ్ క్రియేషన్ మెకానిజం యాప్‌లను ప్రారంభించారు. ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి సమక్షంలో అసంఘటిత రంగాల కార్మికుల కోసం ఏర్పాటు చేయబడిన ఈ %-% శ్రమ్ పథకంతో అనుసంధానం చేస్తూ వారికి ఆర్థిక భద్రత కల్పించేందుకు గాను మెప్మా , కార్మిక శాఖ మధ్య అవగాహన ఒప్పందం చేసుకున్నారు. మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ యాక్షన్ ప్లాన్ ప్రారంభించడం జరిగింది. మెప్మా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ చేపట్టనున్న విన్నూత కార్యక్రమాలు ఈ%-%కామర్స్ ప్రమోషన్ పాలసీ, ఉక్క వర్టికల్, డిజిటల్ ఇనిషియేటివ్స్, పరిపాలనా సంస్కరణలు %-% ఆర్థిక విషయాలు, ఇఆ%-%ఐఆ వర్టికల్, ప్రత్యేక ప్రాజెక్టులు %-% సామాజిక మౌలిక సదుపాయాలు పై ప్రెజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది.

**ఈ ఏడాది కార్యాచరణ ఇలా..**

%-%రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాలలో 30,000 మంది మహిళా పారిశ్రామిక వేత్తలుగా అభివద్ధి చేయాలి. అందులో అంతకుముందు నుంచే వ్యాపారం చేస్తున్న 10 వేల మంది మహిళలకు మరింత శిక్షణ ఇప్పించి అత్యుత్తమ వ్యాపారవేత్తలుగా మరియు 20 వేల మంది మహిళలను కొత్త వ్యాపార వేత్తలుగా అభివద్ధి చేయాలి.

%-% కనీసం 80,000 సంఘాలకు సుమారు రూ.8,000 కోట్ల ఋణాలను బ్యాంకు లింకేజి ద్వారా పట్టణ పేద కుటుంబాలకు అందించాలి.

%-% స్వయం ఉపాధి పథకం (గ్రూప్) కార్యక్రమం ద్వారా 100 మందికి రూ.5 కోట్లు, స్వయం ఉపాధి పథకం(ఇండివిడ్యువల్) కార్యక్రమం ద్వారా 8000 మందికి




రూ.80 కోట్లు మరియు స్త్రీ నిధి పథకం ద్వారా రూ.103 కోట్లు అందించాలి.

%-% కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా లక్ష మందికి లబ్దినందించాలి.

%-% పి ఏం స్వానిధి ద్వారా 1 లక్ష మందికి లోన్ ఇవ్వబడుతుంది.

%-% స్వయం సహాయ సంఘ మహిళల 20000 ఉత్పత్తులను ఛ%-%కామర్స్ లో అన్బోర్డ్ చేసి ఈ సంవత్సరమునకు రూ.10.00 కోట్ల విలువ గల విక్రయాలు జరపాలని నిర్దేశించడమైనది. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎం.వి. శేషగిరి బాబు, మిషన్ డైరెక్టర్ మెప్మా ఎన్. తేజ్ భరత్, జాయింట్ డైరెక్టర్ ఐ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్ సీడ్స్.. లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి సహాయం

-మొదటిపేజీ తరువాయి

రైతులు సాగునీటి ఎద్దడిని ఎదుర్కోవడం ప్రముఖ విత్తన తయారీ సంస్థ 'ప్రసాద్ సీడ్స్' యాజమాన్యాన్ని కదిలించింది. సమస్య పరిష్కారం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించేందుకు ప్రభుత్వంతో భాగస్వాములు అవుతామని ఈ మేరకు ప్రసాద్ సీడ్స్ చైర్మన్ కారుమంచి ప్రసాద్ ముఖ్యమంత్రిని కలిసి వివరించారు. కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్మాణానికి రూ.10 కోట్లు వితరణ ఇస్తామని చెప్పారు. తద్వారా తమ సొంతూరు కాకుమాను గ్రామంతో పాటు ఆ చుట్టుపక్కల గ్రామాల్లో సాగు నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కారుమంచి ప్రసాద్ సూచించిన విధంగా కొమ్మమూరు ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు డీపీఆర్ సిద్ధం చేసి, త్వరగా అనుమతులు ఇవ్వాలని జలవనరుల శాఖ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రసాద్ అందించే ఆర్థిక సాయం ద్వారా లిఫ్ట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. సొంత గ్రామంలో రైతులకు మేలు చేసేందుకు పెద్దమనసుతో ప్రసాద్ ముందుకు రావడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. తాను ఏ ఆలోచనతో అయితే పి4 విధానాన్ని ప్రకటించానో.... దాన్ని అర్థం చేసుకుని వివిధ వర్గాల ప్రజలు ముందుకు రావడం తనకు ఎంతో సంతప్తిని ఇస్తోందని సిఎం అభిప్రాయ పడ్డారు.

**కొమ్మమూరు లిఫ్ట్ ఇలా..**

43 కి.మీ పొడవున్న కొమ్మమూరు కాలువలో చివరి 10



కి.మీ. మేర భూములకు ఎన్నాళ్లగానో సాగునీరు సరిగ్గా అందడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి కాకమాను దగ్గర కొమ్మమూరు కాలువపై లిఫ్ట్ ను నిర్మించాల్సి ఉంది. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాకారమైతే కాకమాను, బీకే పాలెం, అప్పాపురం, గరికపాడు, కొండపాతూరు గ్రామాల్లోని సుమారు 5,315 ఎకరాలకు పుష్కళంగా నీరు అందుతుంది. అలాగే కాకమాను మండలంలో ప్రజలకు తాగునీటి సమస్య తీరుతుంది. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి 10 కి.మీ. పొడవునా చివరి ఆయకట్టు వరకు 100 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా 100 అడుగుల వెడల్పుతో కాలువ అభివద్ధి చేయాల్సి ఉంటుంది. వ్యక్తిగతంగా ఈ ప్రాజెక్టుకు సాయం చేసేందుకు ప్రసాద్ ముందుకు రావడంతో ప్రభుత్వం కూడా అవసరమైన నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయనుంది.

# జగన్‌ను చుట్టేస్తున్న కేసులు

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గతంలో జరిగిన హత్య కేసులు మెడకు చుట్టుకునేలా ఉన్నాయి. ఒకవైపు పరిటాల సునీత తన భర్త పరిటాల రవి హత్యకు కారణం జగన్ అని ఆరోపించడం సంచలనం కలిగించింది. రెండు దశాబ్దాల క్రితం జరిగిన హత్య కేసులో జగన్ ప్రమేయం ఉందని ఆమె చెబుతూ హంతకులకు జగన్ ప్రోద్బలం ఉందని పరిటాల సునీత తెలిపారు. జగన్ సహకారంతోనే తన భర్త పరిటాల రవి హత్య జరిగిందన్న ఆరోపణలతో ఫ్యాన్ పార్టీ కొంత ఉక్కపోతకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరిటాల రవి 2005లో హత్యకు గురయితే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంటే 2025 లో పరిటాల సునీత జగన్ ప్రమేయం ఉందని ఆరోపించడం ఏంటని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.. పరిటాల రవి హత్య జరిగిన సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ఈ హత్యపై నాడు సీబీఐ విచారణకు కూడా ఆదేశించడానికి సిద్ధమయ్యారని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. హత్యపై తర్వాత అనేక ప్రభుత్వాలు మారాయని, వారు విచారణ జరిపినా అసలు నిజం వెలుగు చూసి ఉండేదని చెబుతున్నారు. కానీ రెండు దశాబ్దాల తర్వాత ఇలాంటి ఆరోపణలు చేయడం కేవలం రాజకీయ ప్రేరేపితమైనవని కొట్టిపారేస్తున్నారు. అయితే సునీత చేసిన వ్యాఖ్యలు కొంత జగన్ తోపాటు పార్టీని కూడా ఇబ్బందిపెట్టేవే. ఇప్పటికీ పరిటాలకు వీరాభిమానులున్నారు. ముఖ్యంగా రాయలసీమలో రవి ప్రభావం అనేక నియోజకవర్గాల్లో ప్రభావం చూపే అవకాశముంది.మరోవైపు వైఎస్ వివేకానందరెడ్డి హత్య పై కూడా స్వయంగా సోదరి వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. జగన్ పేరు ప్రస్తావించకపోయినప్పటికీ అవినాష్ రెడ్డిని దోషిగా చూపుతూ ఆమె ఇచ్చిన ప్రకటనలు పార్టీకి ఇబ్బంది కలిగించేలా కనిపిస్తున్నాయి. వైఎస్ వివేకా మర్డర్ జరిగి కూడా ఆరేళ్లుదాటిపోయింది. సీబీఐ విచారణ కూడా చేపట్టింది. అయినా ఇంత వరకూ హత్యకు జరిగిన కారణాలను ఎవరూ గుర్తించలేకపోయారు. ఈ కేసులో కొందరు నిందితులు అరెస్టయినప్పటికీ, అన్నీ వేళ్లూ జగన్ నివాసం వైపు చూపుతున్నాయి. అవినాష్ రెడ్డిని జగన్



రక్షించడం వల్లనే కేసుల నుంచి తప్పించుకోగలిగారని వైఎస్ షర్మిల పరోక్షంగా విమర్శలను ఎక్కుపెట్టడం చర్చనీయాంశమైంది.అవినాష్ రెడ్డి కారణంగా సునీతకు ఆమె పిల్లల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోవడంతో పాటు దర్యాప్తు అధికారులను కూడా బెదిరించడం అవినాష్ రెడ్డి కే చెల్లుతుందని, అయినా అవినాష్ రెడ్డి బెయిల్ పై బయట తిరుగుతున్నారని వైఎస్ షర్మిల అంటున్నారు. పేరుకు అవినాష్ రెడ్డి పేరును ప్రస్తావించినా పరోక్షంగా జగన్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ వివేకా హత్య కేసులో జగన్ ను ప్రజల ముందు దోషిగా పెట్టే ప్రయత్నం షర్మిల చేస్తుందని ఇట్టే అనుకోవాలి. ఇప్పుడు ఈ రెండు హత్య కేసులు జగన్ ను చుట్టుముట్టాయని చెప్పాలి. వేర్వేరు హత్య కేసులయినా జగన్ కు రాజకీయంగా కొంత ఇబ్బందికరమైన వాతావరణం అనే చెప్పాలి.

**షర్మిల తీవ్ర విమర్శలు**

వైఎస్ జగన్ పై సోదరి షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. సరస్వతి పవర్ షేర్ల అవగాహన ఒప్పందంపై స్వయంగా సంతకం చేసిన జగన్ ఇప్పటి వరకూ ఆస్తి ఇవ్వలేదని అన్నారు. తల్లి విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చారని, ఇచ్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించి జగన్ తల్లిని కూడా మోసం చేశారని మండిపడ్డారు.స్వయంగా తల్లిని మోసం చేసిన కొడుకుగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్న షర్మిల తల్లిపై కేసు వేసిన కుమారుడిగా, మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మామగా ఆయన హిస్టరీలో మిగిలిపోతారని అన్నారు. జగన్ కు ఎంత మేరకు విశ్వసనీయత ఉందో తెలుసుకోవాలని వైసీపీ నేతలకు షర్మిల కోరారు. జగన్ నమ్మదగిన నేత కాదని షర్మిల పేర్కొన్నారు.

## ఆస్తులపై అందుకే షర్మిల దుష్ప్రచారం'

-మొదటిపేజీ తరువాయి

ఆస్తులు దర్యాప్తు సంస్థల నియంత్రణ లో ఉన్నాయి. ఆ ఆస్తులు ఇవ్వలేదంటూ వైఎస్ షర్మిల దుష్ప్రచారం చేస్తున్నారు. జగన్ – షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్‌గా ఉంది. ఈనాడు ద్వారా కావాలనే జగన్‌పై దుష్ప్రచారం చేస్తున్నారు. టీడీపీ గ్రాఫ్ రోజురోజుకూ తగ్గుతోంది. ప్రజలను డైవర్ట్ చేసేందుకే ఆమెను తెరపైకి తీసుకొచ్చారు. చంద్రబాబుకు మేలు చేసేందుకే షర్మిల అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు అని సతీష్ రెడ్డి అన్నారు.

**టీడీపీ నేతల డైరెక్షన్‌లోనే పోలీసులు**

టీడీపీ నేతల డైరెక్షన్ లోనే పోలీసులు పనిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఎస్పీ ఆదేశాల కన్నా టీడీపీ ఎమ్మెల్యే మాటకే సీఐలు, ఎస్సైలు ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. పోలీస్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వర్యం చేసిందని ఆయన ధ్వజమెత్తారు.

**లింగమయ్య హత్యను ఖండిస్తున్నాం**

వైఎస్సార్ సీపీ నేత కురబ లింగమయ్య దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు మాజీ మంత్రి శంకర్ నారాయణ. కురబ లింగమయ్య హత్యకు టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత తగిన మూల్యం చెల్లించోకతప్పదన్నారు. టీడీపీ హింసా రాజకీయాలపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాలు చేస్తామన్నారు శంకర్ నారాయణ.

పక్క డాక్యుమెంట్స్ ఉన్నాయి చూపించాలా.. షర్మిల ఆరోపణలపై సతీష్ రెడ్డి కౌంటర్..

పరిటాల సునీతవి హింసా రాజకీయాలు

రాప్తాడు నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత హింసా రాజకీయాలు తీవ్రమవుతున్నాయన్నారు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి. ఎంపీపీ ఎన్నికల్లో బలం లేదంటూనే హింసకు పాల్పడ్డారని విమర్శించారు తోపుదుర్తి. ఈనెల 8వ తేదీన వైఎస్ జగన్ పాపిరెడ్డిపల్లిలో పర్యటిస్తారన్నారని, జగన్ పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. హత్యకు గురైన వైఎస్సార్ సీపీ నేత కురుబ లింగమయ్య కుటుంబాన్ని వైఎస్ జగన్ పరామర్శిస్తారని ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. రాప్తాడు నియోజకవర్గంలో పోలీసుల నిర్లక్ష్యం వల్లే లింగమయ్య హత్య జరిగిందని,. టీడీపీ ఎ?మ్మెల్యే పరిటాల సునీత రాజకీయ హత్యలను ప్రేరిపిస్తున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ గూండాల ఆగడాలపై నిరంతర పోరాటం చేస్తామన్నారు తోపుదుర్తి

## వైసీపీకి కొత్త కష్టాలు

-మొదటిపేజీ తరువాయి

పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితోఎటువంటి శత్రుత్వం పెంచుకోలేదు. 2014లో టిడిపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. అయితే ఏపీలో మాత్రమే టిడిపిని వ్యతిరేకించింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని పల్లెత్తు మాట అనలేదు. పైగా స్నేహాన్ని కొనసాగించింది. నాడు ప్రత్యక్షంగా తెలుగుదేశం పార్టీతో పొత్తు కొనసాగించింది బిజెపి. కానీ తెర వెనుక అదే స్నేహం వైసిపి తో సైతం కొనసాగించిందన్న విమర్శ ఉంది. అప్పట్లో అందుకే చంద్రబాబు ఎన్డీఏ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఇలా టిడిపి బయటకు వెళ్లిందో లేదో బిజెపితో బాహటంగానే స్నేహం చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆ పార్టీ బిజెపికి మిత్రపక్షంగానే కొనసాగింది. అయితే ఎక్కడ అధికారికంగా జరగలేదు. దానికి కారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముస్లిం మైనారిటీల మద్దతు ఉంది. బిజెపితో బహిరంగంగా వ్యవహరిస్తే ముస్లిం మైనారిటీలు దూరం కావడం ఖాయం. దానికి భయపడే మొన్నటి ఎన్నికల్లో బిజెపి పొత్తు ప్రతిపాదనను కూడా జగన్మోహన్ రెడ్డి తిరస్కరించారు. అటు బిజెపి సైతం చివరి వరకు వేచి చూసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోకపోవడంతోనే తెలుగుదేశంతో జతకట్టేందుకు సిద్ధపడింది. అయితే గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాల స్వేచ్ఛ ఇచ్చింది బిజెపి. కానీ అటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈరోజు బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయడం మాత్రం ఆలోచించాల్సిన విషయమే.ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తరువాత లోక్సభ స్పీకర్ ఎన్నిక విషయంలో బిజెపి అడగకముందే మద్దతు ప్రకటించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. చాలా రకాల బిల్లుల ఆమోదానికి మద్దతు ఇచ్చింది కూడా. మొన్నటికి మొన్న డి లిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగిందని స్టాలిన్ నేతృత్వంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశానికి హాజరైతే బిజెపికి వ్యతిరేక ముద్ర పడుతుందని భావించిన జగన్మోహన్ రెడ్డి అటువైపు చూడలేదు. మద్యేమార్గంగా కేంద్రానికి లేఖ రాసి ఊరుకున్నారు. కానీ అటువంటి జగన్మోహన్ రెడ్డి పార్టీ ఎంపీలకు విప్ జారీచేసి మరి వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయించడం అంటే చిన్న విషయం కాదు. దీనిపై బిజెపి అగ్రనేతలు ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. ఇకనుంచి జగన్మోహన్ రెడ్డి విషయంలో ఉదాసీనంగా వ్యవహరించకూడదని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

స్టీల్ ప్లాంట్ నుంచి 3,823 ఉద్యోగులు తొలగింపు

## సమ్మెకు సిద్ధమౌతున్న కార్మిక సంఘాలు

**విశాఖపట్టణం :** వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు విషయంలో యాజమాన్యం వెనక్కి తగ్గడం లేదు. దశలవారీగా తొలగిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు దశల్లో 2,603 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. ఇప్పటకే 1,223 మంది పర్మినెంట్ ఉద్యోగులు వీఆర్ఎస్ తీసుకున్నారు.రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ –ఆర్ఐఎన్ఎల్) ప్రైవేటీకరణ పనులు చకచక జరుగుతున్నాయి. ఒకపక్క అధికార టీడీపీ నేతలు ప్రైవేటీకరణ కాదని చెబుతున్నారు. కానీ మరోవైపు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో చోటు చేసుకున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అనుకూల విధానాలు అమలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు జరుగుతోంది. పర్మినెంట్ ఉద్యోగులను వీఆర్ఎస్ ద్వారా ఇంటికి పంపించే చర్యలు చేపడుతున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో మూడు నెలలకు 1,400 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించాలని, అలా ఏడాదికి 5,600 మంది ఉద్యోగులను తొలగించాలని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగానే గతంలో 1,100 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించగా, తాజాగా మరో 1,503 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇంటికి పంపారు. మరో 440 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెన్యూవల్ చేయకుండా బయట ఉంచారు. వారిని విధుల్లోకి తీసుకోవాలని రీజినల్ లేబర్ కమిషనర్ వద్ద చర్చలు కొనసాగుతున్నాయి.ఉక్కు మంత్రిత్వ శాఖ నుంచి యాజమాన్యంపై రోజు రోజుకు పెరుగుతున్న ఒత్తిడి కారణంగా.. ప్రతిరోజూ వందల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగిస్తున్నారు. మొదటిలో మెడికల్ ఫిట్‌నెస్ లేనివారిని, 55 ఏళ్ల పైబడినవారిని తొలగించాలని యాజమాన్యం నిర్ణయించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. స్టీల్‌ప్లాంట్‌లో దాదాపు 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, దాదాపు 10,000 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఇప్పటి వరకు 2,603 మందిని తొలగించారు. పర్మినెంట్ ఉద్యోగుల్లో 1,223 మంది వీఆర్ఎస్ తీసుకున్నారు.ఇలా దశలవారీగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, పర్మినెంట్ ఉద్యోగులు సంఖ్యను తగ్గిస్తున్నారు. ఉద్యోగుల సంఖ్య తగ్గుదల స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం చూపుతుందని, ఇప్పటికే సెయిల్‌తో పోల్చితే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. ఇప్పుడు ఉద్యోగులను తగ్గించడంతో మరింత నష్టం వాటిల్లుతుందని అన్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె సైరన్ మోగింది. ఈనెల 16 నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగుతున్నారు. మొత్తం 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లనున్నట్లు అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నిర్ణయం తీసుకుంది. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం దిగొచ్చే వరకు సమ్మె చేపట్టాలని నిర్ణయించింది. సమ్మెకు ముందుగా శనివారం కూర్మన్నపాలెంలో భారీ రాస్తారోకో చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7న రీజనల్ లేబర్ కమిషనర్‌తో మరోసారి చర్చలు జరపాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. అనంతరం సమ్మెలోకి కాంట్రాక్ట్ ఉద్యోగులు వెళ్లనున్నారు

# ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ ను కలిసిన నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్లు





- వెంకటాపురం వచ్చిన రాప్తాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.సుధాకర్ నాయుడు
- అనంతపురంలో సునీత, శ్రీరామ్ ని కలిసిన ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణశ్రీ

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 5:** ధర్మవరం, రాప్తాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ల చైర్మన్ లు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం తాజాగా వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్లను నియమించింది. ఇందులో కనగానపల్లి మండలం వేపకుంట గ్రామానికి చెందిన బోయపాటి సుధాకర్ నాయుడు రాప్తాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా, ధర్మవరం మార్కెట్ యార్డు చైర్మన్ గా అరుణశ్రీ నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో సుధాకర్ చౌదరి రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ముందుగా పరిటాల ఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇటు ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణశ్రీ, వైస్ చైర్మన్ ములుగూరు అయ్యప్ప అనంతపురంలోని పరిటాల నివాసానికి వచ్చి ఎమ్మెల్యే సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి శ్రీరామ్ తో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. సుధాకర్ చౌదరి కూడా అనంతపురం వచ్చి శ్రీరామ్ ను కలిశారు. తమకు ఈ అవకాశం ఇచ్చినందుకు ఇద్దరు చైర్మన్లు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ.. వారికి అన్ని విధాలుగా సేవలందించాలని ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ సూచించారు. పార్టీలో మొదటి నుంచి కష్టపడుతున్న తమని గుర్తించి చైర్మన్ పదవి ఇచ్చారని వారు అన్నారు. పరిటాల కుటుంబానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని సుధాకర్ చౌదరి అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం పని చేస్తామని ఇద్దరు చైర్మన్లు తెలిపారు.

# డా.బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని కొనసాగించాలి





- : సమాజంలో సమానత్వం కోసం పోరాటం జరిపిన గొప్ప వ్యక్తి డా.బాబు జగ్జీవన్ రామ్
- : రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పిలుపు
- డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , తదితరులు..

**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 05 :** డా.బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందడుగు వేయలని, ఆయన సేవలను మనందరం గుర్తుంచుకోవాలని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా శనివారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ లో చర్చి ఎదురుగా ఉన్న డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

- ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా జిల్లాలో పెద్ద ఎత్తున ప్రభుత్వ యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు. జాతీయ నాయకులైన బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని గుర్తు చేసుకోవడానికి, భావితరాలకి వారి ఆలోచనలను పంచడానికి కృషి చేయాలన్నారు. డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని తరించి చూస్తే స్వాతంత్ర్య పోరాటంలో కలకత్తాలో జరిగిన కార్మికుల ర్యాలీలో మొట్టమొదటిసారి యువ నాయకుడిగా రాజకీయాలలో తెరమీద ఒక వెలుగు వెలిగిన వ్యక్తి అన్నారు. ఆ తర్వాత క్విట్ ఇండియా ఉద్యమంలో సైమన్ గో బ్యాక్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని జాతీయ నాయకుల దృష్టిని ఆకర్షించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. రాజకీయాలలో స్వాతంత్ర్యం అనంతరం తొలి క్యాబినెట్ నుంచి రాజకీయాలలో ఉన్నంతకాలం మంత్రిగా పనిచేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నా
- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ డా.బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో, ఆదర్శంతో వివిధ ప్రభుత్వ పథకాల అమలులో అనంతపురం జిల్లా ముందంజలో ఉందని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ నుంచి అన్ని పథకాలు యాక్టివేట్ అయ్యాయని, వివిధ సంక్షేమ పథకాల కింద రుణాలు కూడా మంజూరు అయ్యాయని, రాబోయే మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా రుణాలను గ్రౌండింగ్ చేయడం జరుగుతుందన్నారు.
- ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓ కేశవనాయుడు, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ జయంతి



## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 05:** దళితోద్ధార నేత డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుల్ల జోగేశ్వరరావు అన్నారు. మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు ఆధ్వర్యంలో మండపేట మాదిగపేట లో నిర్వహించిన దివంగత భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బి.సార్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు పరిచేందుకు జగజ్జీవన్ రామ్ విశేష కృషి చేశారన్నారు. ఆయన సేవలు దళితుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. అంతకు ముందు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జగజ్జీవన్ రామ్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సవరపు సతీష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దూలి జయరాజు మాదిగ, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, ధూళి జయరాజు, టౌన్ ప్రెసిడెంట్ ఉంగరాలు రాంబాబు, టీడీపీ నాయకులు చాపల వీరబాబు, పెందుర్తి ప్రదీప్, వల్లూరి ఇందిరా దొరకయ్య, సాల్మన్, గోసాల ప్రసాద్, రాజు, ముమ్మిడివరపు నారాయణ, మోరంపూడి సూరిబాబు, గంధం శ్రీను, మోరంపూడి విజయ్, గుండు తాతరాజు, పెందుర్తి వెంకటేష్, బొమ్ము గంగాధర్ , గోసాల నవీన్ ,బొడ్డపాటి మోషే, దూలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని ప్రజా సేవకుడు బాబు జగ్జీవన్ రామ్




బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో టీడీపీ నాయకులు

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 5:** దేశ రాజకీయాల్లో అలుపెరగని ప్రజా సేవకుడు బాబు జగ్జీవన్ రామ్ అని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో ఆ మహనీయుని జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించామన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంతో పాటు స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. భారతీయ వ్యవసాయాన్ని ఆధునికీకరించడంలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. సమాజంలో అందరికీ సమాన అవకాశాలు లభించడానికి జగ్జీవన్‌రామ్ చేసినకృషి అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. 5దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన దళిత మేధావి అని.. అనేక కేంద్ర మంత్రి పదవులకు అలంకారాన్ని అద్దిన దార్శనీకులంటూ వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, కార్పొరేటర్ బాలాంజనేయులు, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచెపు వెంకటేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు సాకే వెంకటేష్, క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్ గౌడ్, ఆర్యవైశ్య నాయకుడు తాటి మధు, టిడిపి నాయకులు సిమెంట్ పోలన్న, నెట్టెం బాలకృష్ణ, హేమంత్, ఈడిగ నాగభూషణం, శ్రీనివాస్ గౌడ్, హరిక్రిష్ణ, పవన్ కుమార్, గురు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతివెడకల్లో పాల్గొన్న మంత్రి సుభాష్





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 05:** రామచంద్రపురం నియోజకవర్గం గొల్లపాలెం గ్రామం లో భారతదేశపు మొట్టమొదటి దళిత ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ గారి 117వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ మహనీయుని స్మరించుకోవడం అదృష్టమని అన్నారు. నేటి తరానికి ఆయన సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, దళిత సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మేళతాళాలతో.. మంత్రి సుభాష్ కి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి ఏప్రిల్ 5 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, కనిగిరి నియోజకవర్గ అశేష ప్రజానీకానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాములవారు వసంత రుతువు చైత్ర శుద్ధ నవమి పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతా యుగంలో జన్మించారు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగిందని, సీతా సమేతంగా అయోధ్యలో శ్రీరాముల వారి పట్టాభిషేకం జరిగింది. బ్రహ్మదేవుడు వాల్మీకి మహర్షికి ఇచ్చిన వరం రామ ఆయనం రామాయణం అంటే రాముని ప్రయాణం. రాముని మార్గమంతా ప్రయాణమంతా ధర్మమయం, చేసినదంతా ధర్మహితం, ప్రజాహితం, జాతి హితం, ధర్మనిష్టని కార్యదీక్షని తను తన జీవితమంతా ఆచరించి చూపిన ధర్మమూర్తి వేదమూర్తి అందుకే రామరాజ్యం అన్నారని దారపనేని పేర్కొన్నారు. చైత్ర శుద్ధ నవమి నాడు భద్రాచలంలో జరిగే సీతారామ కళ్యాణం ఉత్సవం వైభవోపేతంగా జరుపుతారని, భద్రాచలం అయోధ్యను తలపించే విధంగా ఉంటుందని దారపనేని తెలిపారు.

## భోజనం రుచిగా ఉందా

సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి
విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి, ఏప్రిల్ 5:** చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి కనపరచాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు. పుట్టపర్తి మండలంలోని ఎనుములపల్లిలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని, జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమ వసతి గృహాన్ని అంతా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు. నాణ్యతగా మరమత్తు పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. మురుగునీరు పోయి ఉండే విధంగా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ వసతి గృహానికి 5 రోజుల్లోపు పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, శివరంగప్రసాద్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బాలాజీ, సంక్షేమ వసతి గృహ అధికారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

విశ్వ హిందూ పరిషత్




**అంకుశం న్యూస్ కర్నూల్ ఏప్రిల్ 5 :**విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూల్ పట్టణం నందు ఘనంగా బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు నిర్వహించారు కర్నూలు నగరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టిసి మద్దిలేటి విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు, %వీ%. గోవిందరాజులు గారు జిల్లా ఉపాధ్యక్షులు, ఈపూరి నాగరాజు జిల్లా కార్యదర్శి, గూడూరు గిరిబాబు జిల్లా సహకార దర్శి, వెలగల సాయిరాం జిల్లా బజరంగ్దళ్ కన్వీనర్, దేవరపోగు రామకృష్ణ జిల్లా ధర్మప్రసార ప్రముఖ, అయోధ్య శ్రీనివాసరెడ్డి జిల్లా కోశాధికారి, ప్రాంతం నుండి ప్రతాప్ రెడ్డి గారు ప్రాంత విశేష సంపర్క విభాగం, గుడా సుబ్రమణ్యం ప్రాంత సహ కోశాధికారి, విజయుడు గారు విభాగ ధర్మ ప్రచార ప్రముఖ, విశ్వంభర్జీ ఆర్ఎస్ఎస్ జిల్లా వ్యవస్థా ప్రముఖ, శివపురం మణికంఠ రాఘవేంద్ర స్వామి ప్రఖండ కార్యదర్శి, సల్కాపురం బాబురావు వరసిద్ధి వినాయక ప్రఖండ ఉపాధ్యక్షులు, తేజ బజరంగ్దళ్ సంయోజక్ అభయాంజనేయ స్వామి ప్రఖండ మరియు డి.ఎస్.పి (%ఖ్యూా%) మెహబూబ్ భాష తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# సామాజిక సమానత్వమే జగ్జీవన్ రామ్ అభిమతం

– రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత





**అంకుశం న్యూస్ పెనుగొండ ఏప్రిల్ 5:** బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడని, అంటరాని తనానికి వ్యతిరేకంగా తుది శ్వాస విడిచిపెట్టే వరకు పోరాడారని, సామాజిక సమానత్వమే ఆయన అభిమతమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి మంత్రి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీహార్ కు చెందిన బాబు జగ్జీవన్ రామ్ చిన్ననాటి నుంచే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. దేవాలయాల్లోకి, తాగునీటి బావుల వద్దకు దళితుల ప్రవేశానికి తీవ్రంగా కృషి చేసిన మహనీయుడన్నారు. రాజ్యాంగం రూపకల్పనలోనూ సభ్యుడిగా ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ రాజ్యాంగంలో దళితుల హక్కుల కోసం పట్టుబడిన వ్యక్తి అని మంత్రి సవిత కొనియాడారు. స్వాతంత్ర్యానికి ముందు 1946లో జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. నెహ్రూ కేబినెట్ లోనూ, ఇందిరా గాంధీ కేబినెట్ లోనూ మంత్రిగా, ఉప ప్రధానిగా పదవులు నిర్వహిస్తూ... పాలనలో తనదైన ముద్ర వేశారన్నారు. హరిత విప్లవం విజయవంతం కావడంలో అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా జగ్జీవన్ రామ్ దే కీలక పాత్ర పోషించారన్నారు. 1971 భారత్-పాకిస్తాన్ యుద్ధం సమయంలో దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేసి, బంగ్లాదేశ్ ఏర్పాటులోనూ ఆయన ముఖ్యభూమిక పోషించారు. 1908 ఏప్రిల్ 5న జన్మించిన జగ్జీవన్ రామ్ 1986 జులై 6 తేదీన కన్నుమూశారన్నారు. 1952 లో జరిగిన మొదటి ఎన్నికల నుంచి 1986 లో మరణించే వరకు నలభై సంవత్సరాల పాటు ఏకధాటిగా పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగారన్నారు. జగ్జీవన్ రామ్ జయంతిని సమానత్వ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ పోరాటం, పట్టుదల...నేటి యువతకు ఎంతో స్ఫూర్తి అని, ఆయన ఆశయ సాధనకు అందరమూ ఐక్యంగా కృషి చేద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవాడ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

10వ డివిజన్‌లో రూ.45 లక్షల వ్యయంతో నిర్మించిన పార్కును ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్






**అంకుశం ప్రతినిధి విజయవాడ : ఏప్రిల్ 5:** విజయవాడ నగరం నునగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని చర్యలు తీసుకుంటున్నారు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. జిల్లా కలెక్టర్, ఇతర శాఖ అధికారులతో చర్చించి రూపొందించిన మాస్టర్ ప్లాన్‌తో రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమతో చెప్పారని అన్నారు.

శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్‌లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కలిసి పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను వారు స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

10వ డివిజన్ మారుతీ కో%-%ఆపరేటివ్ కాలనీ రెండో రోడ్డులో రూ. 45 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన అక్కినేని పూర్ణచంద్రరావు నగర పాలక సంస్థ ఉద్యానవనాన్ని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కలిసి ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లోని నిరుపేద కుటుంబానికి చెందిన జువ్వి రాముకు రూ.15 వేలు విలువ చేసే తోపుడు బండిని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి రాముకు జీవనోపాధి నిమిత్తం ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఈ కాలనీ వాసులు అందరి కోరిక మేరకు ఎమెల్యే గద్దె రామమోహన్, కార్పోరేటర్ అపర్ణ కలిసి నగర పాలక సంస్థ అధికారులతో మాట్లాడి పార్కు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించారని అన్నారు. పార్కు లోపల ఉన్న కమ్యూనిటీ హాలును కూడా పూర్తి స్థాయిలో పునర్నిర్మాణం చేయించడానికి చాలా మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, వారి ఆశలకు అనుగుణంగానే ఈ హాలును నిర్మాణం చేయించి యోగా, జిమ్‌తో పాటుగా ఇతర అవసరాలను ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామని అన్నారు. నగరంలో వాకింగ్ ట్రాక్‌ల కొరత చాలా తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లోని మైదానాల్లోకి వాకర్లను అనుమతించని పరిస్థితులు కూడా ఉన్నాయని చెప్పారు. త్వరలోనే ఈ పార్కులో కమ్యూనిటీ హాలును ముస్తాబు చేసి ప్రారంభిస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు.

ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు కేఆర్.బాబు, ఎం.నాగేశ్వరరావు, మన్నే జయప్రకాష్, పీజీ తిలక్, కోనేరు బసవేశ్వరరావు, అక్కినేని అంజనా దేవి, దండమూడి చంద్రశేఖరరావు, కొలగాని జగన్మోహనరావు, చలసాని వాసు, కార్పోరేషన్ డీఈ. రమేష్, ఏఈ. రాఘు, ఏఈ. మునీంద్ర పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు డా.బాబు జగ్జీవన్ రామ్





– : ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

– : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,


**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 05 :** స్వాతంత్ర్య సమరయోధుడు డా.బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ లో ఉన్న డిపిఆర్సి సమావేశ మందిరంలో స్వర్గీయ డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి మహోత్సవములను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు. ముందుగా డా.బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

– లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా.బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎన్నో రకాలుగా సేవలు అందించి మనందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఆయన ప్రభుత్వంలో ఎన్నో ఏళ్ళు మంత్రిగా పనిచేశారని, చిరకాలం దేశ సేవలో ఉన్నారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఎంతో సేవ చేశారన్నారు. డా.బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య ఉద్యమం ముందు నుంచి మొదలుకొని ఎమర్జెన్సీ, బంగ్లాదేశ్ యుద్ధం లాంటి అన్ని ముఖ్యమైన వాటిల్లో ఆయన పేరు కనిపిస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను వింటామని, క్షేత్రస్థాయి నుంచి ఆయా సంఘాల సభ్యులు సమస్యలను తమకు తెలియజేస్తున్నారని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– అనంతరం "అనంత ఆణిముత్యాలు" ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ కింద మొదటి సంవత్సరం హార్టికల్చర్ చదువుతున్న విద్యార్థిని ఏ.విజయలక్ష్మికి 25 వేల రూపాయలు, బ్యాంకు పరీక్షల కోచింగ్ కోసం విద్యార్థి డిఎన్.తరుణ్ కి రూ.10 వేలు, డిగ్రీ (బియస్సి) కాలేజ్ రెండేళ్ల ఫీజుకు సంబంధించి విద్యార్థిని డి.అనుషకు రూ.10 వేలు, బీబీఏ కాలేజ్ రెండేళ్ల ఫీజుకు సంబంధించి విద్యార్థి బి.రాజబాబుకు రూ.25 వేలు, సివిల్స్ కోచింగ్ కింద హాస్టల్ ఫీజు కు సంబంధించి విద్యార్థిని డిఆర్.గౌతమికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు.

– ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పరమేశ్వర్, కొండన్న, ఈశ్వరయ్య, డివిఎంసి మెంబర్లు బిసిఆర్ దాస్, యల్లన్న, ఎంఎండి ఇమామ్, వివిధ దళిత సంఘాల నాయకులు నారాయణస్వామి, డి.కృష్ణమూర్తి, దాసరి ఆదినారాయణ, ఎం.ఓబులేసు, కేబి.మధు మాదిగ, సాకే శంకర్, సాకే చిరంజీవి, ఆర్డీఓ కేశవ నాయుడు, ఎస్డీసి ఆనంద్, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్ర రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, డిటీడబ్ల్యుఓ రామాంజనేయులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, తహసీల్దార్ హరికుమార్, ఆయా సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్118వ జయంతి వేడుకలు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 05:** మండపేటలోని కరాచీ సెంటర్‌లో భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్118వ జయంతి వేడుకలు వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండపేట 8 వ వార్డు కౌన్సిలర్, విగ్రహాల కమిటీ కన్వీనర్ మందపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మండపేట మున్సిపల్ చైర్మన్ ప్రతివాద రాణి, మండపేట నియోజకవర్గ వైసీపీ నేత వేగుళ్ళ పట్టాభి రామయ్య, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు లు ముఖ్య అతిథులుగా హాజరై బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశంలో దళితులు, అణగారిన వర్గాల ఉద్ధరణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడనీ కొనియాడారు. ఆయన దేశ రక్షణ మంత్రిగా 1971లో ఇండో-పాక్ యుద్ధంలో చేసిన సేవలు, వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవానికి దోహదపడిన తీరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచూపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు ముమ్మిడివరపు బాపిరాజు, కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్, పెంకే గంగాధర్, షేక్ అలీ ఖాన్ బాబా, జొన్నపల్లి సత్తిబాబు, ఎర్రగుంట అయ్యప్ప, మొండి మురళి, దుగ్గిరాల రాంబాబు, పంపన శ్రీనివాస్, మందపల్లి సంజీవరావు, మందపల్లి సుధాకర్ రావు, కొల్లి సత్యనారాయణ, మడికి ఆనందరావు, దార్ల అబ్రహం, కొడమంచిలి భాస్కరరావు, సింధూరపు సత్యనారాయణ, అయినవిల్లి రవణ, పెందుర్తి సూరిబాబు, సీలి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ప్రతి భక్తుడికి సీతారాముల కల్యాణం తలంబ్రాలు,

జేఈవో వి. వీరబ్రహ్మం





**అంకుశం న్యూస్ కడప ఏప్రిల్ 5:** ఒంటిమిట్ట ఏకశిలా నగరంలో ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యపు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం తెలిపారు. ఒంటిమిట్టలోని టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శనివారం సమీక్ష, సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టిటిడి ఈవో జె శ్యామల రావు ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో అధికారులు పటిష్ట ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 120 గ్యాలరీలలో ఉండే భక్తులతో పాటు, కల్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం 16 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

శ్రీ సీతారాముల కల్యాణోత్సవం తిలకించేలా 15 ఎల్ ఈడీ స్క్రీన్ లు, ఆలయం , కల్యాణ వేదిక, తదితర ప్రాంతాల్లో విద్యుత్ కాంతులతో 38 దేవతామూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు సులువుగా గుర్తించేదెలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో 100 సిసి కెమెరాలు, 3 డ్రోన్ లు, 3 కంట్రోల్ రూమ్ లు, దాదాపు 2400 మంది భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు దాదాపు 3 లక్షల తాగునీరు బాటిల్స్, 250 మంది పారామెడికల్ సిబ్బంది, 35 మంది వైద్య నిపుణులు, 13 మెడికల్ టీంలు, 8 అంబులెన్స్ లు, అగ్నిమాపక సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

హెచ్ డి పీపీ - (18), దాస సాహిత్య ప్రాజెక్టు - (4,) అన్నమాచార్య ప్రాజెక్టు- (8) ఆధ్వర్యంలో మొత్తం 30 కళాబృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మొదటిసారి కళాకృతులుతో సంక్షిప్త రామాయణాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, కల్యాణ వేదిక, ఆలయం, పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్ తో పుష్పాలంకరణలు చేస్తున్నట్లు తెలిపారు.

అనంతరం జిల్లా రెవెన్యూ, పోలీసులు, టిటిడి అధికారులతో కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఏర్పాట్లను జేఈవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జాన్ ఎర్విన్, టిటిడి సీఈ టి వి సత్యనారాయణ, ఎస్ ఈ ఎలక్ట్రికల్ శ్రీ వేంకటేశ్వర్లు, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి కెఎల్ ఎన్ శాస్త్రి, రవాణా శాఖ జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఈవోలు నటేష్ బాబు, శ్రీమతి ప్రశాంతి, సెల్వం, శ్రీ శివప్రసాద్, ఎస్టేట్ అధికారి గుణ భూషణ్ రెడ్డి, డిపిపి కార్యదర్శి శ్రీరాం రఘునాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో రోడ్ల రూపురేఖలు మారుతున్నాయి

రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆలమూరు-ఎంబి పల్లి రోడ్డును 2కోట్ల 4లక్షలతో నిర్మాణం

ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు





**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 5:** రాప్తాడు నియోజకవర్గంలోఐదేళ్ల వైసీపీ పాలనలో గుంతలు రోడ్లతో ప్రజలు నరకం చూసారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం-తగరకుంట రోడ్డులో ఉన్న ఆలమూరు నుంచి ఎంబి పల్లి వరకు నూతనంగా నిర్మించిన రోడ్డును ఆమె ప్రారంభించారు. 2కోట్ల 4లక్షలతో ఈఏపీ మరియు ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్స్ ప్రాజెక్టు నిధులతో 4కిలోమీటర్ల మేర బిటి, సీసీ రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డును శనివారం సాయంత్రం ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన పరిటాల సునీతకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున ఊరేగింపుగా ఆమె గ్రామానికి వెళ్లారు. ప్రతి ఒక్కర్నీ పలుకరిస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గతంలో ఈ గ్రామానికి అనంతపురం నుంచి రావాలంటే గంట సమయం పట్టేదని... కానీ ఇప్పుడు పది నిమిషాల్లో చేరుకుంటున్నారని అన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలోనే ఈ గ్రామానికి రోడ్డు మంజూరు అయిందని.. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో రోడ్డు పనులు ముందుకు సాగలేదన్నారు. గత వైసిపి పాలనలో రోడ్లు వేయకపోగా.. ఉన్న రోడ్లను ధ్వంసం చేశారన్నారు. పనులు చేయకుండా కాంట్రాక్టర్లను అడ్డుకున్నారన్నారు. కూటమి వచ్చాకే రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో ఏ గ్రామంలో కూడా రోడ్డు సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

## జనసేన రాష్ట్ర నాయకులు చిలకం మధుసూధన రెడ్డిని కలిసిన మార్కెట్ యార్డు చైర్మన్..శ్రీ మతి అంబటి అరుణ శ్రీ



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 5:** ధర్మవరం మార్కెట్ యార్డు నూతన చైర్మన్ గా నియమించబడిన శ్రీ మతి అంబటి అరుణ శ్రీ,జనసేన రాష్ట్ర నాయకులు చిలకం మధు సూధన రెడ్డి ని మర్యాద పూర్వకముగా వారి స్వగృహం లో శనివారం కలిశారు.